ప్రజాశక్తి
www.prajasakti.com
బుధవారం 22 ఫిబ్రవరి 2023
5
వైఎస్ఆర్

వేధింపులు ఆపాలని తపాలా ఉద్యోగుల ధర్నా

కడప అర్బన్ : ఆధిపత సాధ్యంకాని లక్ష్యాలను విధిస్తూ ఉద్యోగులను మానసిక ఒత్తిడికి గురి చేయడంతో పాటు ఆర్థికంగా చితికిపోయేలా చేయడం వంటివి అధికారులు మానుకోవాలని అఖిలభారత తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో కడప తపాలా సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుటా ధర్నా చేశారు. ఈ సందర్భంగా డివిజనల్ సెక్రటరీలు జి.వి.సుబ్బారెడ్డి, పివి నరం మాట్లాడుతూ తక్షణమే లక్ష్యం విషయంలో ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలని పేర్కొన్నారు. లేని పక్షంలో తదుపరి కార్యాచరణలో భాగంగా విజయవాడ సిపిఎంజి కార్యాలయం ఎదుట నిర్వహించే ఒక్క రోజు ధర్నా కార్యక్రమం చేపడతామని తెలిపారు. పెద్ద ఎత్తున పాల్గొంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇతర నాయకులు రమణయ్య, పాలకొండ్రాయుడు, మునాఫ్, వెంకట్, గోవింద, మహబూబ్ బాషా, ప్రభాకర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు. పెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి జయరాములు, కోశాధికారి సుబ్బరాయుడు మద్దతు తెలిపారు.

నేడు భారీగా నామినేషన్లు

కడపలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నామినేషన్లు
అనంతపురంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పశ్చిమ రాయలసీమ పట్టభద్ర, ఉపాధ్యాయ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ల దాఖలు కసరత్తు ఊపందుకుంది. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల తరుపున ప్రాతి నిథ్యం వహిస్తున్న పలువురు ఎమ్మెల్సీ అభ్యర్థులు బుధవారం కడప, అనంతపురం కలెక్టరేట్లలో నామినేషన్ దాఖలు చేయడానికి భారీ అనుచరగణంతో కలిసి బయల్దేరనున్నారు. కడప కలెక్టరేట్‌లో వైసిపి తరుపున స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి పి.రామసుబ్బారెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లో వైసిపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిసింది. భారీ అనుచరగణంతో అనంతపురం కలెక్టరేట్‌కు బయల్దేరి వెళ్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిసింది. వైసిపి, టిడిపి, ఇతర స్వతంత్ర్య అభ్యర్థులు పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేయనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల కమిషన్ ఈ నెల 13 నుంచి నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీ స్థానానికి పోటీ పడుతున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఏర్పాట్లలో నిమిగ్నమై ఉండడం, వరుసగా సెలవులు రావడంతో నామినేషన్ల దాఖలు గడువుకు ఒక్కరోజు ముందు దాదాపుగా ఆశావహ అభ్యర్థులందరూ నామినేషన్లు వేయడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయడంతో ఎన్నికల అంకంలో మొదటి అడుగు పడినట్లు అవుతుంది. ఇక్కడి నుంచి ఎన్నికల ప్రచారం ఊపందుకునే అవకాశం ఉంది. ముమ్మరంగా ఎన్నికల ప్రచారాలు చేయడం, ప్రత్యర్థులపై పైచేయి సాధించి, ఎన్నికల్లో గెలుపొందడానికి వ్యూహప్రతివ్యూహాలకు పదునుపెట్టడం మొదలుకుని ప్రలోభాలకు గురిచేయడం వంటి ప్రయత్నాలు జోరందుకునే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు. ఇప్పటికే అధికార పార్టీ అభ్యర్థి బాక్సులను పంపిణీ చేస్తున్నారనే వార్తలతో కేసులు నమోదు కావడం రాయలసీమ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే.

అమ్మభాషను గౌరవించండి

-గానుగపెంట హనుమంతరావు

ప్రజాశక్తి-కడప అర్బన్

జన్మ నిచ్చిన తల్లి దండ్రులను, మాతృభాష అయిన తెలుగును ప్రతి ఒక్కరూ తప్పక గౌరవించాలని మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగు భాషా వికాస ఉద్యమ అధ్యక్షుడు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు హితవు పలికారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా రుద్రభారతి పేటలోని పురపాలక ప్రాథమిక పాఠశాలలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాష పై గౌరవం, మమకారం కలిగించే విధంగా పాఠశాలలలో చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలో తెలుగు తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తే తనవంతు ప్రథమ విరాళంగా రూ. 10 వేలు ఇస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు శేషారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, ప్రభుకుమార్, మొల్ల సాహితీ పీఠం జిల్లా మహిళా కార్యదర్శి స్వర్ణలత, ఉపాధ్యాయులు రిహానాబీ, శివప్రసాద్ రెడ్డి, ఆసిఫ్ వెంకటేశ్వరి పాల్గొన్నారు. అనంతరం భాషాభిమానులైన రాజేంద్ర, పార్వతి, వరలక్ష్మి, నాగభూషణం తెలుగుభాష ఔన్నత్యాన్ని గురించి వివరించారు. అంతకుముందు నిర్వహించిన తెలుగు పద్యాల పోటీలతో విజేతలైన తమ్మిశెట్టి ధన్యశ్రీ, ఫణీంద్ర గుప్త, నాగ సాయి శ్రీకృష్ణ, విశ్వజిత్, దుర్గయ్యకు నగదు పారితోషికం, పుస్తకాలు, ధృవీకరణ పత్రం అందజేశారు. **ప్రాముఖ్యతను తెలియజేయాలి** పిల్లలకు మాతృభాష ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందని ఎస్‌టియు జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎస్ నజీబుల్లా అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థలో ని మున్సిపల్ కార్పోరేషన్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో మాతృ భాష దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సెక్రెటరీ రాజేశ్వరి, వాలంటీర్ అమృత, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సలీమ, విద్యార్థులు పాల్గొన్నారు. **మాతృభాషను కాపాడుకుందాం** మాతృభాషను బతికించుకుంటే సంస్కృతి నిత్యం విరాజల్లుతుందని యోగి వేమన విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్ డీన్ ఆచార్య తప్పట రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖ విభాగాధిపతి ఆచార్య జి. పార్వతి అధ్యక్షతన ' అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం' ఆర్ట్స్ బ్లాక్ లోని సెమినార్ హాల్లో నిర్వహించారు. తెలుగు శాఖ ఆచార్యులు, వై వి యు పరీక్షల నియం త్రణ అధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి, తెలుగు శాఖ సహ ఆచార్యులు డాక్టర్ ఎంఎం వినోదిని, తెలుగు శాఖ అధిపతి ఆచార్య జి. పార్వతి, జర్నలిజం శాఖ అధ్యాపకులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు స్కాలర్లు పవన్ కుమార్ రెడ్డి, సందీప్ కుమార్, వెంకటయ్య, విద్యార్థులు జేబీ ఉల్లా, మాధురి తెలుగుభాష గొప్పదనాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు డా. టి. మోజెస్, పి.చిట్టిబాబు, డా.వై హరిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న హనుమంతరావు

వారసత్వ సంపద భావితరాలకు అందించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

మన పూర్వీకులు, ప్రకృతి, మేధావులు మనకు అందించిన విలువైన జాతీయ వారసత్వ సంపదను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని లయన్స్ పాస్ట్ గవర్నర్ మానస కె. చిన్నపరెడ్డి అన్నారు. భారత జాతీయ కళావారసత్వ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని మున్సిపల్ హైస్కూలు మెయిన్‌లో జాతీయ వారసత్వ సంపదపై విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ డిజైనింగ్ పోటీలు నిర్వహించారు. ఇంటాక్ జిల్లా కన్వీనర్ ఎస్.ఎలియాస్‌రెడ్డి అధ్యక్షత వహించారు. చిన్నపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవుని మనుగడ దానిపైనే ఆధారపడి ఉందన్న విషయాన్ని నేటి తరానికి తెలిపేందుకు వారసత్వ ఆహారంపై పోటీలు నిర్వహించామని చెప్పారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం సంస్థ విశేషంగా కృషి చేస్తోందని, చెప్పారు. సంస్థ కన్వీనర్ ఎలియాస్ రెడ్డి మాట్లాడుతూ ఆదిమానవుడి నుంచి ఆధునిక మానవుడి వరకు ఆహారానికి ముఖ్య పాత్ర ఉందని పేర్కొన్నారు. సంస్థ జీవిత కాల సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పలు దేశాల్లో ఆహారం వ్యాపారమయమైందని, పర్యాటకం, ఆతిథ్య రంగాలలో ఎంతో ప్రాముఖ్యత ఉందని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ కో - కన్వీనర్ పాలెం వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయులు నాగమణి, పి.వి. సుబ్బారెడ్డి, పార్వతమ్మ, శాంతినికేతన్ హైస్కూలు సిబ్బంది పాల్గొన్నారు. పోటీలకు సుమారు 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. వ్యాసరచనతోపాటు పోస్టర్ డిజైనింగ్‌లో కూడా ఆసక్తిగా పాల్గొన్నారు.

కళాశాలలపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రాక్టికల్స్ పేరుతో అక్రమాలకు పాల్పడిన కార్పొరేట్, ప్రయివేట్ జూనియర్ కళాశాలల పై ఆర్ఐఒ రమణరాజు విచారించి చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఓ.నాగేంద్రబాబు డిమాండ్ చేశాడు. మంగళవారం పిడియస్‌యు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఇంటర్ ఒకేషనల్ ప్రాక్టికల్స్ జరుగుతున్నాయని, నగరంతోపాటు, బద్వేల్, రాయచోటి, రైల్వేకోడూరు, రాజంపేట, పులివెందుల ప్రాంతాల్లో కార్పొరేట్, ప్రయివేట్, ఒకేషనల్ ఎయిడెడ్ కళాశాలల యాజమాన్యాలు ప్రాక్టికల్స్‌లో అధిక మార్కులు వేస్తామని చెప్పి ఎటువంటి రసీదు ఇవ్వకుండా రూ.1300 నుంచి రూ. 2000 వేల వరకు విద్యార్థుల తల్లిదండ్రులు నుంచి అక్రమంగా వసూలు చేశారని పేర్కొన్నారు. దీని వల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. కడప నగరం తప్ప రాయచోటి, మైదుకూరు, బద్వేల్ ప్రాంతంలోని ఒకేషనల్ జూనియర్ కళాశాలలో డమ్మీ అభ్యర్థులతో ప్రాక్టికల్స్ చేయిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ఆర్ఐఒ రమణ రాజు స్పందించి ఆయా కళాశాలలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నగర నాయకులు జగదీశ్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఫొటో గ్రాఫర్ అబ్దుల్ రషీద్ మృతి

ప్రజాశక్తి- కడప అర్బన్

సీనియర్ ఫ్రీ లాండ్స్ ఫొటోగ్రాఫర్ అబ్దుల్ రషీద్ (రాయల్ రషీద్) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. నగరంలోని రహమతుల్లా వీధిలో ఉన్న చాంద్ ఫిరా గుంబద్ దర్గా దగ్గర ఉన్న అంజదియా మస్జిద్‌లో అసర్ నమాజ్ తర్వాత జనాజ నమాజ్ చేశారు. అనంతరం చిలకలబావి దగ్గర ఉన్న మద్దె ఖాన్ మస్జిద్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ ధర్మ చంద్ర రెడ్డి, సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ దాదాపు 60 ఏళ్ల నుంచి రాయల్ రషీద్ అద్భుతంగా సేవలందించి అందరివాడుగా ప్రజా మన్ననలు పొందడం ఎంతో ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో రాయల్ రషీద్ తనయులు కరీముల్లా, షబ్బీర్, జిల్లా ప్రముఖులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

మహిళా క్రికెట్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - కడప

ప్రత్యేక క్రికెట్ శిక్షణలో పాల్గొన్న బాలికలు

కడప జిల్లాలో మహిళా క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ క్రికెట్ అకాడమీ కన్వీనర్ పి. సంజయ్‌కుమార్ రెడ్డి, డిసిఒ ఎస్. ఖాజామైనుద్దీన్, సభ్యులు విష్ణు మోహన్ రావు, రెహమాన్ తెలిపారు. జిల్లాలో మహిళ క్రికెట్ అభివృద్ధి లో భాగంగా మంగళవారం గంగాభవాని స్కూల్ బాలికలకు స్థానిక వై.ఎస్. రాజారెడ్డి, ఎసిఎ స్టేడియంలో ప్రత్యేక క్రికెట్ శిక్షణ కార్యక్రమం జిల్లా క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి బాలికలకు క్రికెట్‌లో మంచి శిక్షణ ఇచ్చి వారిని ఉన్నత స్థాయి క్రికెట్‌కు ఎదిగేలా తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయమని తెలిపారు. ఇందులో భాగంగానే గంగాభవాని స్కూల్ బాలికలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ప్రతి పాఠశాలకు చెందిన బాలికలకు నిర్వహించి వారిని క్రికెట్లో రాణించే విధంగా తయారుచేస్తామన్నారు. మహిళలకు క్రికెట్‌లో ఎన్నో అవకాశా లున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా కోచ్ వై. హరీష, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ విజయలక్ష్మి, స్కూల్ బాలికలు పాల్గొన్నారు.

బకాయిల చెల్లింపునకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్ కుమార్

ఉద్యోగుల బకాయిలు చెల్లింపులకు చట్టబద్ధత కల్పించాలని ఎపి జిఇఎ జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మైనర్ ఇరిగేషన్ కార్యాల యంలో 'ఉద్యోగుల బకాయిలు- చెల్లింపులు- చట్టబద్దత' అంశంపై చర్చా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని పేర్కొ న్నారు. ఇప్పటికే రావాల్సిన జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవులు పెండింగ్‌లో ఉండడం వల్ల ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగి భారీగా నష్ట పోతున్నారని పేర్కొ న్నారు. ఈ నెల 10 వరకు కూడా జీతాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఉద్యోగిని చైతన్యం చేయడం, ఉద్యోగుల మద్దతు కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు రమేష్ కుమార్, సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రఘురామ నాయుడు, తాలూకా అధ్యక్షలు కృష్ణ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ రామాంజులరెడ్డి, ఇరిగేషన్ శాఖ సంఘ నాయకులు రాజా డేవిడ్, జిలాని, ఇతర శాఖల నాయకులు పాల్గొన్నారు.

పైప్‌లైన్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి- పోరుమామిళ్ళ

మేజర్ పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డు సాయిబాబా గుడి సమీపంలో రోడ్డు విస్తరణ మరమ్మతు పనుల నేపథ్యంలో మెయిన్ పైప్ లైన్ పగిలిపోవడంతో మంగళవారం సర్పంచ్ యనమల సుధార్ తన సొంత నిధులతో పైప్ లైన్ మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల పరిధిలో ఉన్నటువంటి మెయిన్ మోటర్ కాలిపోవడంతో ఐదువీధులలో నివసిస్తున్న ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. వెంటనే మోటర్ మరమ్మతులు చేపట్టి సమస్యలు పరిష్కరించామన్నారు.

నైతిక విలువలు నేర్పించాలి

-కలెక్టర్ వి.విజయ్‌రామరాజు

ప్రజాశక్తి- కడప అర్బన్

విద్యా శాఖ సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలను కూడా నేర్పించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు బాధ్యతగా మంచి చెడులు తెలియ చెప్పాలని కలెక్టర్ వి. విజయ్ రామరాజు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాలులో విద్యాశాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల విద్యాశాఖ, సమగ్ర శిక్ష సెక్టరల్ అధికారులు పాఠశాలలలోని విద్యార్థుల సమస్యలను గుర్తించాలని పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు. చైల్డ్ లేబర్ ఏవైనా సమస్యలు ఉన్నాయేమో పరిశీలించాలని అన్నారు. డ్రాప్ అవుట్ అయిన పిల్లలను వెంటనే గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో చదువుతున్న 18 సంవత్సరాలు లోపు ఉన్న విద్యార్థినీ తల్లిదండ్రుల నుంచి తమ పిల్లలకు 18 సంవత్సరాలు దాటిన తరువాతనే వివాహం చేస్తామని నశ్రీశీ లేఖను రాయించుకోవాలని చెప్పారు. ఆయా గ్రామ సచి వాలయ పరిధిలో ఆడ పిల్లలకు వయస్సు ధ్రువీకరణ పత్రం ఇచ్చేముందు అంగన్వాడీ కార్యకర్త, ఎఎన్ఎం, సచివాలయ పోలీస్ జాగ్రత్తలు వహించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం, బలవంతపు వివాహానికి పాల్పడితే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న పిల్లలకు అదనపు తరగతి క్లాసులను ఏర్పాటు చేసి సిలబస్ పూర్తిచేసి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఎక్కడ కూడా పదవ తరగతిలో తప్పిన ఒక్క విద్యార్థి కూడా ఉండకూడదని, ఉపాధ్యాయులు నాణ్య మైన విద్యను బోధించి ఉత్తీర్ణతను సాధించాలని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరును తప్పక చూడాలని పేర్కొన్నారు. కన్సిస్టెంట్ రిథం యాప్‌లో సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరించాలని పేర్కొన్నారు. నాడు నేడు పనులు నాణ్యతగా చేపట్టాలని చెప్పారు. పాఠశాలల్లో చదువుతున్న 8, 9, 10 వ తరగతి విద్యార్థినిలకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లను చేయాలని తెలిపారు. సచివాలయాల్లోని విద్యా అసిస్టెంట్‌లతో మండల అధికారులు సమావేశం ఏర్పాటు చేసి డ్రాప్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలన్నారు. కళ్లు లేని పిల్లలను గుర్తించి జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకురావాలని వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజు, మండల విద్యాశాఖ, సర్వ శిక్ష సెక్టరల్ అధికారులు పాల్గొన్నారు.

వసతి గృహంలోని వంటశాలను పరిశీలిస్తున్న జడ్జి ఎస్. కవిత

సత్ప్రవర్తనతో విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి - కడప

విద్యార్థులు సత్ప్రవర్తనతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత సూచించారు. విద్యార్థులు ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్తలు వహించాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. మంగళవారం కడప నగరంలోని ప్రకాష్ నగర్‌లో గల సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ అన్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. గృహంలోని వంటశాలను, వసతి గదులను, పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. మధ్యాహ్న సమయంలో వారికి అందుకున్న భోజనం సదుపాయాలను పరిశీలించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకుని రావచ్చు అన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ జాయింట్ డైరెక్టర్ జయ ప్రకాష్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు

జగన్ నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసం

ప్రజాశక్తి - కడప

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసం ఉందని వైసిపి జిల్లా అధ్యక్షులు కె.సురేష్ బాబు అన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనను చూసి దిక్కుతోచని స్థితిలో టిడిపి కొట్టు మిట్టాడుతూ ఉందని అన్నారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, ఆ పార్టీకి ఎవరు దగ్గరయ్యే పరిస్థితి లేదని అన్నారు. 2024లో వైసిపి అఖండ మెజారిటీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మధ్యాహ్నం అపూర్వ కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ అభ్యర్దుల ఎంపిక విషయంలో గతంలో ఎవరూ సామాజిక న్యాయం పాటించలేదు అన్నారు. 45లో 30 మంది బిసి, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. దేశంలో అందరూ హర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తుందన్నారు. కౌన్సిల్‌లో బిసి లకు 68 శాతం భాగస్వామ్యం చేసిందని చెప్పారు. మహానేత వైఎస్ఆర్ పాలన ప్రజాకర్షకంగా పాలించారని చెప్పారు. అందువల్లే ప్రజలు సంతోషంగా ఉన్నారు అని తెలిపారు రాష్ట్రంలో నీటి ప్రాజెక్టులు వైఎస్ఆర్ వల్లే పూర్తయ్యాయన్నారు. నాడు - నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, సచివాలయ వ్యవస్థ వంటి పాలనతో బ్రహ్మండమైన పాలన సాగుతోందన్నారు సమావేశంలో మాజీ మంత్రి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ సుబ్బారెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బిసిలకు న్యాయం చేసిన సిఎంకు ధన్యవాదాలు

ప్రజాశక్తి- కడప

బిసిలకు 11 ఎమ్మెల్సీ సీట్లు కేటాయించి పెద్ద పీట వేసిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తల పుల్లయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు, ఉపాధ్యక్షులు కల్లా సుధాకర్, యువజన అధ్యక్షులు సిఆర్ఐ సునీల్ జయ ంత్, మహిళా అధ్యక్షులు వల్లూరు నారాయణమ్మ, నగరాధ్యక్షులు త్రివిక్రమ్, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. మంగళవారం జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కడప పాత బస్టాండ్ వద్ద గల పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి గజమాల తో అలంకరించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కూడా బిసిలకు దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పస్తం అంజి, మహిళా ఉపాధ్యక్షురాలు జయ లక్ష్మమ్మ, గౌరవ సలహా దారులు నారాయణ, శ్రీనివాసులు, ధనలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు : జెసి

ప్రజాశక్తి - కడప

ఫ్యాక్టరీలలో అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు, వాటిని నివారించడానికి, సురక్షితంగా ప్రజలను కార్మికులను కాపాడడానికి ముందస్తు వ్యూహంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సాయికాంత్‌వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు, వాటిని నివారించడానికి మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించిందన్నారు. దీని ప్రకారం జిల్లా చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పరిశ్రమలలో రసాయన అత్యవసర పరిస్థితిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తు వ్యూహంలో భాగంగా నగర శివార్లలోని ఇండస్ట్రియల్ ఏరియాలో ఈ నెల 23న ఐఒసిఎల్ బాట్లింగ్ ప్లాంట్‌లో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ, ఫైర్ శాఖల అధికారులు సమన్వయంతో తరచుగా మాక్ డ్రిల్ కార్యక్రమాల్లో పాల్గొని కార్మికుల్లో, ప్రజల్లో ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై అవగాహన పెంపొందించాలన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ కల్పించేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు జిల్లా స్థాయి కమిటీలో పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ, ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రెడ్ కేటగిరీ లో ఉన్న పరిశ్రమల్లో తగిన రక్షణ, భద్రత కల్పించేందుకు, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోటోకాల్ చర్యలను కచ్చితంగా పాటించాలన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడ పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని చెప్పారు. సమావేశంలో నగర పాలక కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ఆర్‌డిఒ ధర్మచంద్రారెడ్డి, పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ కృష్ణ మూర్తి, హెచ్‌పిసిఎల్ మేనేజర్ మన్మథరావు, ఐఒసిఎల్ మేనేజర్ ధర్మారావు, జిల్లా ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మీరా ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఎపిస్‌పిడిసిఎల్, ఫైర్,పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆగడాలకు కళ్లెం వేయాలి

కడప అర్బన్: వైసిపి ప్రభుత్వ ఆగడాలకు గవర్నర్ కళ్లెం వేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్ బాబు కోరారు. మంగళవారం టిడిపి జిల్లా కార్యాలయంలో టిడిపి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతోందని విమర్శించారు. గన్నవరం టిడిపి కార్యాలయానికి వైసిపి గుండాలు వెళ్లి కార్యాలయంలోని ఫర్నిచర ధ్వంసం చేసి, బయట ఉన్న కారును కాల్చడం చాలా దుర్మార్గమని వాపోయారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిపైకి దాడి చేయడానికి వెళ్లడం, ఇదేనా ప్రజాస్వామ్యమంటే అని ప్రశ్నించారు. ఇన్ని అరాచకాలు, దుర్మార్గాలు చేస్తున్నా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. వెంటనే దాడి ఘటనకు ప్రధాన కారకుడైన ఎంఎల్‌ఎ వంశీ ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర మైనార్టిసెల్ ప్రధాన కార్యదర్శి సిఎస్ నాసర్ ఆలీ పాల్గొన్నారు.

గర్భిణులకు ప్రత్యేక సేవలు

ప్రజాశక్తి- కలసపాడు

మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో గర్భిణులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యులు డాక్టర్ సాయితేజ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో సుమారు 50 మంది గర్భిణులకు బిపి, షుగర్, రక్తపరీక్షలు చేయించారు. రక్తహీనత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతినెలా 9న గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. గర్భిణులందరూ తప్ప పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్, స్టాఫ్‌నర్సు, వైద్యులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

టెన్నిస్ టోర్నమెంట్ విజయవంతం

ప్రజాశక్తి - కడప అర్బన్

ట్రోఫీ అందజేస్తున్న కందుల రాజేశ్వరమ్మ

నగరంలోని ఆఫీ సర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఈనెల 15 నుంచి 21 వరకు నిర్వహించిన సీనియర్ నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. మంగ ళవారం ఆఫీసర్స్ క్లబ్‌లో టోర్నమెంట్‌లో విజేతలకు ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్ డైరెక్టర్ జీవా విలి యమ్స్, కోశాధికారి డాక్టర్ ఎం.సి వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా దాతలు కందుల శివానందరెడ్డి సతీమణి కందుల రాజేశ్వరమ్మ, అరుణాచలం ఆస్పత్రి అధినేత డాక్టర్ అరుణ, విస్డమ్ పాఠశాల ఎమ్‌డి సుధీర్‌రెడ్డి, డాక్టర్ జి.సాయి ప్రసాద్‌రెడ్డి, బిసి కార్పొరేషన్ ఇడి డాక్టర్ వి. బ్రహ్మయ్య, ఆఫీసర్స్ క్లబ్ కోశాధికారి జె.కె. వీరభద్రయ్య హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల నుంచి జాతీయస్థాయిలో ఈ టోర్నమెంట్ నిర్వహించామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి 35 నుంచి 75 ఏళ్ల వయస్సు కల వారు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. సహకరించిన దాతలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు, అతిథులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

జువెనైల్ హోమ్‌లో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని గుర్రాల గడ్డ వద్ద ఉన్న జువెనైల్ హోమ్‌ను కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ మంగళవారం పరిశీలించారు. భోజనశాల పెయింటింగ్ చేయించాలని, దోమల నివారణ కోసం తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. మరుగుదొడ్లలో కుళాయిలు, మురుగునీరు వెళ్లే పైపులైన్స్ మార్చాలని, ఎప్పటిక్పుడూ శుభ్రం చేయాలని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న చెక్కలను పిల్లలకు ఉపయోగపడే కబోర్డులుగా తయారు చేయాలని పేర్కొన్నారు. కిటికీల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. గార్డెన్‌లో కూరగాయల మొక్కలను నాటాలని సూచించారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా పరిసరాలను తీర్చిదిద్దేలా ఎలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు..

కర్నూలు జెసికి మాతృవియోగం

ప్రజాశక్తి - చాపాడు

కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ శెట్టిపల్లి రామసుందర్‌రెడ్డి మాతృమూర్తి కాంతమ్మ(62) సోమవారం రాత్రి హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందారు. వీరి స్వగ్రామం మండల పరిధిలోని నక్కలదిన్నె. కొన్ని రోజుల క్రితం గ్రామంలో ద్విచక్ర వాహనంలో నుండి ఆమె కింద పడి గాయపడగా.. చికిత్స నిమిత్తం హైదరాబాదులోని హాస్పిటల్‌కు తరలించారు. కాంతమ్మ మృతదేహాన్ని స్వగ్రామం తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ఆయన సతీమణి ప్రభావతమ్మ నక్కలదిన్నెకు చేరుకుని నివాళులర్పించారు. జెసి రామసుందర్‌రెడ్డిని ఓదార్చారు. ఎమ్మెల్యే దంపతులతోపాటు కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల కలెక్టర్లు అధికారులు, ఎంపిపి లక్ష్మయ్య, జడ్పిటిసి భర్త శంతారాజు, వైసిపి నాయకులు జయరామిరెడ్డి, జయసుబ్బారెడ్డి, సివి సుబ్బారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



కాంతమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

అన్ని వర్గాల ప్రజలకూ లబ్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కొత్తపల్లె పంచాయతీలోని కానపల్లెలో మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన పాలనతో పేదలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. మొదటినుండి తనపట్ల ప్రజలు ఎనలేని అభిమానాన్ని చూపుతూ వస్తున్నారన్నారు. తాను అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు అండగా నిలుస్తానన్నారు. మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సానబోయిన శేఖర్ యాదవ్, సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాజారామ్‌రెడ్డి, సోములవారిపల్లె సర్పంచ్ ప్రశాంతి, మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, ఎంపిటిసి పేరం సునీత, మహేశ్ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు స్వాతి, లక్ష్మీనారాయణరెడ్డి, సుమలత, తాటి లక్ష్మీదేవి, బీబీజాన్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిసిఎంఎస్ ద్వారా శనగలు కొనుగోలు

ప్రజాశక్తి - లింగాల

మండల కేంద్రమైన లింగాల సహకార సొసైటీ బ్యాంకులో మంగళవారం డిసిఎంఎస్ ద్వారా శనగలు కొనుగోలు పులివెందుల అగ్రి కల్చర్ ఏడి అశోక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడి మాట్లాడుతూ ప్రతి రైతు శనగల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్వింటా శనగలు రూ.5,335గా నిర్ణయించారన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ నరసింహారెడ్డి, తహశీల్దార్ శేషారెడ్డి, డిపో మేనేజర్ శివప్రసాద్‌రెడ్డి, వ్యవసాయ అధికారి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏడి అశోక్‌రెడ్డి

క్రైం కార్నర్

వేంపల్లెలో యువకుడి దారుణ హత్య

సంఘటనాస్థలంలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న సిఐ వెంకటేశ్వర్లు , ఇన్‌సెట్‌లో విజయ్‌కుమార్ (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని ప్రియా తోటలో నివాసం ఉన్న తమ్మిశెట్టి విజయ్‌కుమార్ (23)అనే యువకుడు దారుణంగా హత్యకు గురైన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. విజయ్‌కుమార్ బెల్దార్ పని చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. గత కొద్ది నెలలు క్రితం మృతుడు ప్రేమ వివాహం చేసుకున్నాడు. సోమవారం రాత్రి ఇంటి నుండి వెళ్లిన విజయ్‌కుమార్ ఇంటికి తిరిగి రాలేదు. వేంపల్లె పంచాయతీ పాములూరు రహదారిలోని మైన్స్ ప్రాంతంలోని కంపచెట్లు మధ్య శవమై పడి ఉన్న విషయం ఆ ప్రాంతంలోని రైతులు గమనించారు. పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ తిరుపాల్ నాయక్ సంఘటనాస్థలం వద్దకు వెళ్లి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రాత్రి సమయంలో స్నేహితులతో కలిసి మద్యం సేవించినట్లు తెలిసింది. ముందుగా విజయకుమార్‌ను కొట్టి చంపి, పెట్రోల్ పోసి నిప్పు పెట్టినట్లు ఆనవాలు కనిపించాయి. పెట్రోలు పోసి నిప్పు పెట్టడంతో శరీరం అర్ధభాగం కాలిపోయింది. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

నీటి కుంటలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక కదిరి రోడ్డులో ఉన్న నీటి కుంటలో స్నానం చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తూ కాలు జారీ అందులో పడి సంజయ్ పాండే (22) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాలు మేరకు.. మంగళవారం మధ్యప్రదేశ్‌కు చెందిన సంజయ్ పాండే యురేనియం కర్మాగారానికి సంబంధించి టెస్టింగ్ బోరు పాయింట్‌లో పనిచేసేవాడు. సోమవారం సాయంత్రం స్నానం చేసేందుకు నీటి కుంటలోకి దిగి గల్లం తయ్యాడు. విషయం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ హుస్సేన్, సిబ్బంది, ఫైర్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలం చేరుకొని ఆ వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేప ట్టారు. కుంటలోతు ఎక్కువగా ఉండడం, రాత్రి కావ డంతో గాలింపు చర్యలు నిలిపివేశారు. మంగళవారం మైలవరం గజ ఈతగాళ్లను రప్పించి యువకుడి మృత దేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సంజయ్ పాండే (ఫైల్‌ఫోటో)

ఉరి వేసుకుని విద్యార్థి..

జమ్మలమడుగు : పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డులోని గాయత్రి నగర్‌కు చెందిన ఎం.శ్రావణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. జమ్మలమడుగు పట్టణంలోని జాన్స్ హై స్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్న ఎం. శ్రావణ్‌కుమార్‌రెడ్డి మనస్థాపానికి గురై ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి చంద్రశేఖర్‌రెడ్డి కూలి పనులు చేసుకుంటూ కుమారుడ్ని చదివి స్తున్నాడు. మంగళవారం ఉదయం తల్లిదండ్రులు ఇద్దరు కూలికి వెళ్లిన సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. కూలి పనులు ముగించుకొని వచ్చిన అతని తల్లి కుమారుడు ఫ్యాన్‌కు ఉరి వేసుకున్న సంగతిని గుర్తించింది. తల్లిదండ్రులు ఇద్దరు తమ కొడుకు మృతదేహంపై పడి విలపించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుబ్బారావు తెలిపారు.

బాబోయ్.. దోమలు!

బెంబేలెత్తుతున్న పట్టణ వాసులు.. పట్టని మున్సిపల్ అధికారులు

మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని పాత బస్టాండ్ నుండి కన్నెల్లూరు చౌరస్తా వరకు రోడ్డు ఇరువైపులా ఉన్న ప్రజలు, వ్యాపారులు దోమలతో హడలిపోతున్నారు. దోమలు బాబోయ్.. దోమలు అంటూ సతమతమవుతున్నారు. పట్టణంలోని ఇతర ప్రాంతాలతో పోల్చుకుంటే దోమలు అధికంగా తమ ప్రతాపాన్ని ప్రొద్దుటూరు రోడ్డు ప్రాంతంలో చూపిస్తున్నాయి. సాయంత్రం ఆరుగంటలు దాటితే రోడ్ల పైన ఉన్న వ్యాపారులు, ఇళ్లల్లో ఉన్న వారు దోమల బెడదను తట్టుకోలేకున్నారు. ఇది ఎక్కడి దోమల బెడద అంటూ ప్రజలు భయాం దోళనలో ఉంటున్నారు. మున్సిపల్ అధికారులు దోమల బెడదను తప్పించాలని వారు కోరుతున్నారు. దోమల విజృంభణకు ప్రధాన కారణం.. ప్రొద్దుటూరు రోడ్డు నుండి కన్నెల్లూర్ చౌరస్తా వరకు ఉన్న మురుగు కాలువేనని స్థానికులు పేర్కొంటున్నారు. 2018లో నూతనంగా నిర్మించిన కాలువ లెవెలింగ్ లేకపోవడంతో ఎక్కడి మురుగునీరు అక్కడే నిలిచిపోతోంది. ఈ నేపథ్యంలో దోమలు అధికంగా వ్యాప్తి చెందు తున్నాయని ప్రజలు వాపోతున్నారు. అప్పటి కాంట్రాక్టర్ లెవెలింగ్ సరిగ్గా వేయకపోవడంతో వర్షాకాలంలో సైతం వర్షపు నీరు కూడా ప్రవహించడంలేదు. మున్సిపల్ అధికారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు, వ్యాపారస్తులు నిత్యం దోమల బెడదతో నరకయాతన అనుభవిస్తున్నారు. ఆ ప్రాంత ప్రజలు అనేక రోగాలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా మలేరియా, టైఫాయిడ, డెంగీ వ్యాధులు వేధిస్తున్నాయి. మున్సిపల్ అధికారులు దోమల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రొద్దుటూరు రోడ్డు మురుగునీరు ప్రవహించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు. కనీసం ఆ ప్రాంతంలో ఉన్న ప్రజాప్రతినిధులైనా దోమల బెడదను గుర్తించి, పరిష్కరించాలని కోరుతున్నారు.

నిలబడేందుకు వీలు కావడం లేదు

సాయంత్రం ఆరుగంటలు దాటితే దోమలతో రోడ్డుపై కాసేపు నిలబడేందుకు వీలు కావడంలేదు. వ్యక్తి నిలబడితే దోమల గుంపు చేరి రక్తాన్ని పీల్చేస్తున్నాయి. మున్సిపల్ అధికారులు స్పందించి దోమల బెడదను వీలైనంత త్వరగా పరిష్కరించాలి.

- లక్కిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

నిత్యం జ్వరాలతో బాధపడుతున్నాం

ప్రొద్దుటూరు రోడ్డులో నివాసమున్న తమపై నిత్యం దోమలు దాడి చేస్తున్నాయి. దోమల కాటుతో పదేపదే ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాల్సి వస్తోంది. ఆస్పత్రికి వెళితే మలేరియా అని చెబుతున్నారు. మా ప్రాంతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు స్పందించి దోమల సమస్యకు పరిష్కారం చూపాలి.

- ఎం.శాంతయ్య

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రకృతిలో సహజంగా లభించే ఎరువులతో పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఎఒ వెంకటకృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని బడుగువారిపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన వేరుశనగ పంటలో మంగళవారం ఆయన పొలంబడి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా క్రిమిసంహారక మందులు వాడకుండా పూర్తిగా వావిలాకు, వేప నూనె కషాయాలు, ద్రవజీవామృతం, ఘనజీవామృతం, పుల్లటి మజ్జిగ, చేప బెల్లం ద్రావణం ఉపయోగించి వేరుశనగ పంటను సాగు చేస్తున్నట్లు తెలిపారు. సహజ ఎరువులపై రైతులకు అవగాహన కల్పించారు. వేరుశనగలో అంతర పంటగా ముల్లంగి, గోరుచిక్కుడు, క్యాబేజీ, క్యాలీఫ్లవర్ సాగు చేసి లాభాలు పొందుతున్నట్లు చెప్పారు. పొలంబడి కార్యక్రమంలో 14 వారాలపాటు ప్రతివారం క్రమం తప్పకుండా క్షేత్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్‌రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్, సిబ్బంది విజయ్ కుమార్‌రెడ్డి, రమణయ్య, భూపాలుడు, సుధీర్, రామసుధ, శ్రీదేవి, శైలజ, పావని,అంజనమ్మ, రాధిక, లక్ష్మీదేవి, పుష్పావతి, రైతులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటలో పొలంబడి నిర్వహిస్తున్న ఎఒ, సిబ్బంది

గుడిసె దగ్ధం

రూ.12 లక్షలకుపైగా ఆస్తి నష్టం

కాలిపోయిన నగదు, ఇంట్లోని వస్తువులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక రూరల్ పరిధిలోని దొరసానిపల్లె బైపాస్ రోడ్డు రైల్వేస్టేషన్ వద్ద మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆలస్యంగా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. వివరాలిలా ఉన్నాయి.. జంగం మోతి సుధాకర్ కంతులకు ఇంటి సామాన్లు ఇచ్చే వ్యాపారం చేసుకుని జీవించేవారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. సుధాకర్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నారు. డబ్బు కొంచెంకొంచెం కూడబెట్టుకొని చీటీలు కట్టుకున్న డబ్బులు రూ.5లక్షలు సోమవారం ఇంటికి తెచ్చుకున్నారు. మంగళవారం ఇంటిల్లిపాది జమ్ములమ్మకు ఒక్కపొద్దు తీర్చుకునేందుకు గుడికి వెళ్లారు. గుడి నుంచి ఇంటికి వచ్చేలోపు గుడిసె పూర్తిగా కాలిపోయింది. వ్యాపారానికి తెచ్చిన రూ.7లక్షలతోపాటు ఎలక్ట్రికల్ వస్తువులు ఇంట్లో బంగారు, వెండి నగలు ప్రమాదంలో పూర్తిగా బూడిద పాలయ్యాయి. బాధితులు కట్టుబట్టలతో నిలువ నీడలేక రోడ్డున పడ్డారు. ఇళ్లల్లో ఎవరూ లేని సమయంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడంతో బాధితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తమను ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

అధిక బరువుతో అనారోగ్యం

మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మీకుమారి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అధిక బరువుతో అనారోగ్యాలు ఎక్కువ వస్తాయని, ప్రతి ఒక్కరూ ఐడియల్ వెయిట్ మెయింటేన్ చేయాలని సోమాజిగూడా యశోద హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో అండ్ బేరియాట్రిక్ సర్జన్ డాక్టర్ కోన లక్ష్మీకుమారి సూచించారు. స్థానిక నాగలక్ష్మి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మంగళవారం ఆమె మాట్లాడుతూ ఊబకాయం వల్ల షుగర్, టైప్-2 డయాబెటిస్, హార్ట్‌స్ట్రోక్, నిద్రలేమి, ఒత్తిడి వంటి అనేక రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. బిఎంఐ 5 నుండి 10 పాయింట్లు అధికంగా ఉంటే డైట్ ద్వారా తగ్గించుకోవచ్చన్నారు. 30 పాయింట్లు దాటితే బేరియాట్రిక్ సర్జరీ తప్పనిసరిగా చేయించుకోవాలని వివరించారు. ఊబకాయం వలన జాయింట్ పెయిన్స్ వస్తాయని, రీ ప్లేస్ సర్జరీ జరిగినా నిష్ప్రయోజనమని ఆమె వివరించారు. కానీ బేరియాట్రిక్ సర్జరీ తర్వాత సరైన డైట్, ఎక్సర్‌సైజ్ వల్ల ఈ రోగాలు తగ్గుముఖం పడతాయని పేర్కొన్నారు. ఈ సర్జరీకి రూ.4 నుండి రూ.4.5 లక్షల ఖర్చని తెలిపారు. సర్జరీ తర్వాత చాలా మందికి బిపి, షుగర్ తగ్గాయని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్య, ఎస్ఎస్ఎన్ కళ్యాణ్ కొండేట, డాక్టర్ కాకర్ల బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని పార్నపల్లె రోడ్డులో ఉన్న శ్రీ సరస్వతీ విద్యా మందిరంలోని విద్యార్థులకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 'నైతిక విలువలు-మానవత్వం' అనే అంశంపై మంగళవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు రాఘవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మానవత్వం ఉంటే నైతిక విలువలు వాటంతట అవే వస్తాయన్నారు. జీవితాలకు ఒక క్రమబద్ధత రావాలంటే మళ్లీ మానవతా విలువలను తీసుకురావాలన్నారు. విద్యార్థులు మంచి నడవడిక పొందేందుకు వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్ర, పరిశోధనలకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక సెయింట్ థామస్ పాఠశాలలో మంగళవారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక, పరిశోధనల వల్ల చిన్ననాటి నుండి ఆసక్తి పెరుగుతుందని హెడ్ మిస్ నిర్మల పేర్కొన్నారు. విద్యార్థులు కూడా తమ పరిశోధన ద్వారా మానవాళి అభివృద్ధికి పాటుపడేలా కష్టపడాలన్నారు. విద్యా అవకాశాలు ఎలా ఉన్నా గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో సిస్టర్ జ్యోతి, సిస్టర్ సరీనా విద్యార్థుల ప్రతిభను బట్టి మార్కులు ఇచ్చారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంపీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రజా సమస్యలను వింటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. స్థానిక ముఖ్యమంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులను ప్రజల ఇంటి వద్దకే పంపి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు గడపగడప మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ప్రజల విన్నతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించారు.

ఎఐసిసి ప్రతినిధిగా తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డిని నియమించారు. దేశ వ్యాప్తంగా ఎఐసిసి సభ్యులు జాబితాను కాంగ్రెస్ కమిటీ విడుదల చేసింది. ఆ జాబితాలో ఆంధ్రప్రదేశ్ నుండి 45 మందిని ఎంపిక చేయగా వారిలో 20 మందిని కో-అప్షన్ సభ్యులుగా ఎఐసిసి ఎంపిక చేసింది. వీరిలో కడప జిల్లా నుండి పిసిసి మీడియా చైర్మన్‌గా ఉన్న డాక్టర్ తులసిరెడ్డి, కమలమ్మ, గుండ్లకుంట శ్రీరాములు ఎఐసిసి సభ్యులుగా ఎంపికయ్యారు.

టిడిపి కార్యకర్తలపై దాడి అమానుషం

- రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కాకినాడ జిల్లా జగ్గంపేట గన్నవరంలో వైసిపి కార్యకర్తలు రెచ్చిపోయి రాడ్లు, కర్రలతో టిడిపి కార్యకర్తలపై దాడి చేసి, కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం చేయడం అమానుషమని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసు శాఖ తీరు చూస్తుంటే వైసిపిలో విలీనం చేశారని, వైసిపి గూండాలకు పోలీసులు పూర్తి స్వేచ్ఛ నిచ్చినట్లు అనుమానంగా ఉందన్నారు. గూండాలు దాడి చేస్తూ ఉంటే పోలీసులు మౌనంగా చూస్తున్నారన్నారు. పట్టాభిని రాత్రంతా పోలీసులు ఇబ్బందులకు గురి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తెలుగు యువత ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రొద్దుటూరు : ప్రజాస్వామ్య దేశంలో రౌడీయిజంతో రాజకీయాలు చేయాలనుకోవడం తగదని టిఎన్‌టియుసి కడప పార్లమెంటరీ అధ్యక్షులు కుతుబుద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గన్నవరంలోటిడిపి కార్యాలయంపై దాడిని ఖండించారు.

ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాల్లో జరిగిన అవకతవకలు, నిర్మాణాలపై సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ల ద్వారా నివేదికలు తెప్పించి హౌసింగ్ డిఇ విజయబాబు, మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు లక్షల 50 వేల రూపాయలు రికవరీ చేశామని తెలిపారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ రికార్డుల ప్రకారం ఏ లెవెల్‌లో ఉన్నాయో ఆ లెవెల్‌లో ఉండేలా చేశామన్నారు. 5,6ఇళ్లకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని తెలిపారు. అవి కూడా రెండుమూడు రోజులలో పూర్తవుతాయని వారు పేర్కొన్నారు. ఇకనుండి ఖచ్చితమైన రికార్డులు ఉండాలన్నారు. లేదంటే చర్యలు తప్పవని సచివాలయం ఇంజనీర్ అసిస్టెంట్లను హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ సందీప్, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రిలిమినరీ రాత పరీక్షలో అర్హత సాధించి పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగం పొందాలనుకొనేవారు పులివెందుల పోలీసుశాఖ ఆధ్వర్యంలో మనోహర టీం శిక్షకులచే ఉచిత శిక్షణ పొందవచ్చని డిఎస్‌పి శ్రీనివాసులు తెలిపారు. ఆ మేరకు మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ పట్టణంలోని సిఎస్ఐ చర్చి గ్రౌండ్‌లో మంగళవారం నుండి సెలక్షన్లు పూర్తయ్యేవరకు ఉచితంగా 1600, 100 మీటర్స్ రన్నింగ్, లాంగ్ జంప్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. వివరాలకు పార్నపల్లి రోడ్డులోని శ్రీమహాలక్ష్మి ఫర్టిలైజర్స్ దుకాణ యజమాని మనోహర్ సెల్ 99631 85756ను సంప్రదించాలని డిఎస్‌పి సూచించారు.

భారీగా ప్లాస్టిక్ కవర్లు పట్టివేత

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని మారుతి హాల్ రోడ్‌లో ఉన్న ఓ దుకాణంలో భారీగా ప్లాస్టిక్ కవర్లను మంగళవారం పురపాలక అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పులివెందుల పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడమే ధ్యేయంగా కమిషనర్ వివి నరసింహారెడ్డి తన సిబ్బందితో కలిసి పలు చోట్ల తనిఖీ నిర్వహించారు. ఆ మేరకు మారుతి హాల్ రోడ్డులోని సురేష్, మల్లికార్జున దుకాణాలపై దాడులు నిర్వహించారు. దాదాపు 1500కిలోల ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని సురేష్ అనే వ్యక్తికి రూ,10,000, మల్లికార్జునకు రూ.20,000 అపరాధ రుసుం విధించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, సచివాలయం శానిటరీ సెక్రెటరీలు, మేస్త్రిలు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ కవర్ల సంచులు

మహారాజశ్రీ కడప ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 180/2021
D.R.K.No. 219/2020

M/S Esha Pallavi Chits (P) Ltd, Kadapa Rep by Its Director/Foreman.

...Decree Holder

Vs

N.V.S. Acha and Others.

...J.Drs

J.Dr. No:3 :
Yepuri Venkateswarlu, S/o Y.Venkata Ramana, Aged 31 years, working as Police Constable No.2615, %The Dist Police Office, Kadapa.

J.Dr.No.3 కి U/121 Rule 48 of C.P.C. Notice

పిటిషనరు/ Decree Holder Jdr No.3 పై Salary Attachment కొరకు పై E.P.ని దాఖలు చేసివున్నారు. కనుక మీరు 24/2/2023 తేదీన ఉదయం 10గం॥ 30ని॥లకు పైకోర్టులో స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై ఎటువంటి ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకొనవలెను. అట్లు లేని యడల పై E.P.ని పరోక్షంగా తీర్మానించబడును.

//By Order Of the Hon'ble Court//

జి.శ్రీనివాసులు నాయుడు
D.Hr. తరపున అడ్వకేటు,
కడప.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA.

S.O.P. 2/2023

1. Thanikanti Venkata Narayana.
2. Thanikanti Sreenivasulu.

...Petitioners

Vs

NIL.

...Respondents

NOTICE

పై నెంబరు పిటిషన్‌ను పిటిషనర్స్ తండ్రి గారైన Thanikanti venkata Ramana గారి ప్రావిడెంట్ ఫండ్ అమౌంట్ 57,600/-ను తీసుకొనుటకు పిటిషనర్స్ పై నంబర్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున పై నంబరు పిటిషన్ 16/3/23వ తేదీన పై కోర్టులో వాయిదా వున్నది. ఎవరికైనా ఆక్షేపణలు వున్న యెడల ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో హాజరు కావలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

S. SREENIVASULU
Advocate for the Petitioners

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA.

I.A.NO. 513 of 2022
O.S.NO. 991 of 2022

Between:
Sri. Busireddy Malleswar Reddy, S/o Chinna Malla Reddy, Age: 45 Years, Occ.:Farmer, R/o: H.No.:1/112, Busireddy Palli(V), Gopulapuram(P), C.K.Dinne(M), Kadapa(Dist.).

...Petitioner/Plaintiff

Vs

Busireddy Baleswara Reddy, S/o Malla Reddy, aged not known but major, Farmer, Residing at Busireddypalle Village, Gopulapuram Post, C.K. Dinne Mandal, Kadapa District.

...Respondent No.4/Defendant No. 4

నోటీసు

పైన తెలిపిన వాది, మీ పై మహారాజశ్రీ కడప ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్, నందు పై తెలిపిన దావాను దాఖలు చేసిఉన్నారు. అట్టి దావా నందు మీరు కోర్టు నుండి పంపిన నోటీసులు తీసుకోనందున, కోర్టు ఉత్తర్వు ప్రకారము పత్రికా ముఖమున మీకు నోటీసును పంపుచున్నాము. సదరు కేసు 07.03.2023 తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున మీకు ఎవరికైన, ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట పై తేదిన ఉదయం గం.10.30 నిమిషములకు ప్రత్యక్షముగాకానీ, లాయర్ గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 07-03-2023

//By Order Of the Hon'ble Court//

MADDU RAMESH
Advocate, Kadapa City.
Cell:9059510001

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA.

O.S.NO. 991 of 2022

Between:
Sri. Busireddy Malleswar Reddy, S/o Chinna Malla Reddy, Age: 45 Years, Occ.:Farmer, R/o: H.No.:1/112, Busireddy Palli(V), Gopulapuram(P), C.K.Dinne(M), Kadapa(Dist.).

...Plaintiff

Vs

Busireddy Baleswara Reddy, S/o Malla Reddy, aged not known but major, Farmer, Residing at Busireddypalle Village, Gopulapuram Post, C.K. Dinne Mandal, Kadapa District.

...Defendant No. 4

నోటీసు

పైన తెలిపిన వాది, మీ పై మహారాజశ్రీ కడప ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్, నందు పై తెలిపిన దావాను దాఖలు చేసిఉన్నారు. అట్టి దావా నందు మీరు కోర్టు నుండి పంపిన నోటీసులు తీసుకోనందున, కోర్టు ఉత్తర్వు ప్రకారము పత్రికా ముఖమున మీకు నోటీసును పంపుచున్నాము. సదరు కేసు 07.03.2023 తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున మీకు ఎవరికైన, ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట పై తేదిన ఉదయం గం.10.30 నిమిషములకు ప్రత్యక్షముగాకానీ, లాయర్ గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 07-03-2023

//By Order Of the Hon'ble Court//

MADDU RAMESH
Advocate, Kadapa City.
Cell:9059510001

IN THE COURT OF HON'BLE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA.

O.S.No. 975/2022

Bank of Baroda, Main Branch, Rep by its Manager, main Branch, 7Roads, Kadapa City and District.

...Plaintiff

Vs

1) M/S Noble Hardware and Paints Stores, Rep by. Its Proprietor Shaik Mahammad Jakeria, Shop D.No:21/615, near 7Roads, Palem Papaiah Street, Kadapa.
2) Shaik Mohammad Jakeria, S/o Peeran Saheb Shaik, proprietor of M/S Noble Hardware and Paints Stores, Muslim, resident of D.No.6/229-1, Upstairs, K.M.Ho Street, Kadapa.

...Defendants 1 and 2

1, 2 ప్రతివాదులకు సమన్లు

వాది అయినటువంటి బ్యాంక్ ఆఫ్ బరోడా, కడప వారు పైన తెలిపిన 1 మరియు 2వ ప్రతివాదులపైన రికవరీ మొత్తాన్ని కోరుతూ దావాను దాఖలు చేసియున్నారు. ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా రాజశ్రీ కోర్టు వారు ప్రతివాదులు 1 మరియు 2ల హాజరు నిమిత్తమై 16/3/2023 తేదీన ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసివున్నారు. ఆ దినమున 1 మరియు 2 ప్రతివాదులు సదరు కోర్టు నందు హాజరు అయి తమ ఆక్షేపణలు మరియు వాదనలు వినిపించుకోవలెను. లేనంతట మీ పరోక్షముగా తీర్మానించెదరు అని తెలియజేయడమైనది.

//By the Order Of Court//

P.GOUTHAM KUMAR
B.Com., B.L.,
Advocate,
3/2056, Maruthi Nagar, Kadapa-516001.